

# సూర్య

www.suryaa.com


18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


శుక్రవారం 21 ఫిబ్రవరి 2025


## ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్ అందజేయాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....ప్రతీ ఇంటికి ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ (ఓటర్ స్లిప్) అందజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హవేలి ఘన్పూర్ తాసిల్దార్ సింధూ రేణుక కలెక్టర్ ను కలవడం జరిగింది. హవేలీ ఘన్పూర్ మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ ఔరంగాబాద్ లో పోలింగ్ స్టేషన్ నెంబర్ 428 లో జిల్లా కలెక్టర్ తన ఓటు హక్కుకు సంబంధించిన ఓటర్ స్లిప్ ను సంబంధిత తాసిల్దార్ ద్వారా తీసుకోవడం జరిగింది.జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ. ఓటర్ స్లిప్స్ పంపిణీ పూర్తయిన తరువాత రిపోర్టు సమర్పించాలని సంబంధిత అధికారులు, తహసీల్దర్లను ఆదేశించారు. షె డ్యూల్ ప్రకారం ఓటర్ స్లిప్స్ పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని , సూచించారు . ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ మరియు ఉపద్యాయులు , తమ ఓటు హక్కును ఈనెల 27వ తారీఖున తమ తమ పోలింగ్ కేంద్రాలలో వినియోగించుకోవాలని తద్వారా ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ వివరించారు.సమావేశంలో హవేలీ ఘన్పూర్ తాసిల్దార్ సింధు రేణుక సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాధించవచ్చు

### : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మిగతా 4లో


## విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి

### : తొగుట రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్



తొగుట మేజర్, న్యూస్ : విద్యార్థులు చదువుపై పట్టు వదలకుండా దృష్టి సారించి కోరుకున్న ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేయాలని తల్లిదండ్రుల కళలను సహకారం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగ్రవాల్ బాలికలను ఉద్దేశించి మాట్లాడారు. గురువారం రోజున మండల పరిధిలోని రాంపూర్ లో గల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల/కళాశాల ను సందర్శించారు. విద్యార్థినిలతో కలిసి తరగతి గదిలో జరుగుతున్న పాఠాలను విన్నారు. ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులకు మరియు 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సమయంలో ఏ విధంగా సిద్ధం కావాలో సమయాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని పరీక్షా సమయంలో భయం లేకుండా పరీక్షలు ఎలా వ్రాయాలో సూచించారు. పాఠశాలలో త్రాగునీటి వసతి, భోజనశాల మరియు విద్యార్థినుల పడక గదులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఆహారం తయారు చేసే విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని పాఠశాల ప్రిన్సిపాల్ కు



సూచించారు... తొగుట ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

తొగుటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. రోగులు ఎంతమంది వస్తారని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు నాణ్యమైన చికిత్సలు అందించాలని అన్ని పరీక్షలు అందించాలని సూచించారు. రోగుల వివరాలు రిజిస్టర్ లో నమోదు చేస్తున్నారా లేదా అని రిజిస్టర్లను పరిశీలించారు. వైద్యులు వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో

### పది గొర్రెలు మృతి ఒక్కరికి గాయాలు



కొల్చారం మేజర్ న్యూస్: కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామ శివారులో నాగరాజు గౌడ్ కోళ్ల ఫారం సమీపంలో గల ఎన్ హెచ్ 765 డి రోడ్డుపైన వెంకయ్య తండ్రి మల్లయ్య వయసు 60 సంవత్సరాలు కులం కుర్మా వృత్తి గొర్ల కాపరి గ్రామం మెదక్ దాయరా కు చెందిన వ్యక్తి మరియు తన బంధువైన కురుమ శ్రీశైలం ఇద్దరు కలిసి బుధవారం తేదీ 19 రోజున నాడు రాత్రి అందాజా 12:30 గంటల సమయంలో తన గొర్రెలను చిన్న ఘనపూర్ వైపు నుండి మెదక్ వైపు కొట్టుకొని వెళ్లుచుండగా అదే సమయంలో హైదరాబాద్ వైపు నుండి వస్తున్న ఏదో గుర్తుతెలియని కారు డ్రైవర్ తన కారును అతి వేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి వెనుక నుండి డి కొట్టడంతో గొర్ల కాపరి వెంకయ్యకు గాయాలయ్యాయి వెంకటయ్య తో పాటు గొర్లకు ఢీకొట్టడంతో అక్కడికక్కడే 10 గోర్లు మృతి చెందాయి మరియు కొన్ని గొర్రెలకు స్వల్ప గాయాలు అయినట్టు తెలిపారు గొర్ల కాపర్ల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ కేస్ ఫైల్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆయిల్ ఫాం ఫ్యాక్టరీనీ సందర్శించిన :జిల్లా కలెక్టర్.ఏం.మను చౌదరి






మిగతా 8లో

# డంప్ యార్డు ఎత్తి వేయాలని నర్సాపూర్ రిలే నిరహార దీక్ష



నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్ : నర్సాపూర్ బస్టాండ్ ఆవరణలో లిజేఏసీలి నాయకులు చేపట్టిన రిలే నిరహార దీక్షలు గురువారంతో నాలుగవ రోజుకు చేరుకుంది. నర్సాపూర్ అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసే డంపు యార్డు ను ఎత్తివేయాలని మాజీ ఎంపీటీసీ సత్యం గౌడ్ డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా బల్దియా ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్ మాట్లాడుతూ నర్సాపూర్ అటవీ ప్రాంతంలో డంపు యార్డు ఏర్పాటు చేయడం వల్ల నర్సాపూర్ అడవితో పాటు చుట్టు పక్కల 24 గ్రామాల చెరువులలోని నీరు ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పంబల్ల బిక్షపతి,బాల్ రెడ్డి,మొహమ్మద్ ,షేక్ హుస్సేన్ ,రాంచెందర్,జనార్ధన్ గౌడ్, కదారి నాగరాజు,చంద్ర శేఖర్ ,రాధా కిషన్ గౌడ్,సమీ ఉద్దీన్,బాబు,మున్ను, దుర్గేశ్,వినయ్,సద్దాం,మొహిస్,తదితరులు ఉన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్ట

## వెంకట్ గౌడ్ (గజిని )ప్రత్యేక చొరవతో



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం అప్పాజీపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మాజీ సర్పంచ్ మండల గౌడ సంఘం అధ్యక్షులు వెంకట్ గౌడ్ (గజిని) తన సొంత ఖర్చులతోవిగ్రహాన్ని తయారు చేయించి ప్రతిష్ట చేయించడం జరిగింది అప్పాజీపల్లి కొల్చారం మండల పరిధిలో ఎవరైనా కష్టాల్లో ఉన్నారని తెలిస్తే తనకు తోచినంత సహాయాన్ని చేస్తుంటారు అప్పాజీపల్లి గ్రామంలో శివాజీ యూత్ కోరిక మేరకు తన సొంత ఖర్చులతో అప్పాజీపల్లి గ్రామంలో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి అప్పాజీపల్లి గ్రామవాడవాడల్లో శివాజీ చిత్రపటాలతో కాషాయ జెండాలతో డీజే చొప్పులతో ఊరేగింపుగా వెళ్లి అంగరంగ వైభవంగా శివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మేఘమాల సంతోష్ కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ పోతంశెట్టిపల్లి తాజా మాజీ సర్పంచ్ నర్సింలు. ధనరాజ్ అప్పాజీపల్లి శివాజీ యూత్ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లేబర్ బోర్డు కమిషనర్ ను వెంటనే నియమించాలి

## : బి.ఎన్.ఆర్.కె.ఎస్.రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం



సిద్దిపేట:మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఉన్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం లేబర్ బోర్డు కమిషనర్ ను నియమించక పోవడం శోచనీయమని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చైర్మన్ ను నియమించాలని డిమాండ్ చేశారు భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం.ఈ మేరకు గురువారం పత్రికా ప్రకటన ద్వారా ఆయన తెలియజేస్తూ రాష్ట్రంలో భవన నిర్మాణ రంగాల కార్మికుల సమస్యలను చెప్పుకోవడానికి సరైన అధికారిని ఇప్పటి వరకు నియమించక పోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా కూడా ఇప్పటి వరకు లేబర్ బోర్డు కమిషనర్ ను నియమించక పోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు.ప్రస్తుతం రెండు వేల కోట్ల రూపాయలు లేబర్ బోర్డు వద్ద ఉన్నాయని ఈ సమయంలో భవన కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఆ నిధులు కేటాయించుకునే పరిస్థితి లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.కార్మికులు పడే కష్టాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ప్రమాదాలు జరిగితే తక్షణమే భీమా వర్తింప చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.మంత్రి జూపల్లి కృష్ణారావు కార్మికుల పక్షాన మాట్లాడడం శుభ సూచకమని మంత్రి జూపల్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా చూడాలని కోరారు.

# బీఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడితే గుర్తింపు ఉంటుంది : బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చేవెళ్ల విఠల్

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్: మండలంలోని మామిడిపల్లి గ్రామంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు మామిడిపల్లి గ్రామ స్థానికులు మహబూబ్ పటేల్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి మండల బీఆర్ఎస్ శ్రేణులు, వివిధ గ్రామాల బీఆర్ఎస్ ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చేవెళ్ల విట్టల్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కష్ట పడ్డ ప్రతి నాయకునికి గుర్తింపు ఉంటుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ క్యాడర్ కు, దిశ నిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. ప్రజలందరూ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. అంతకుముందు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామ శివారులోని దర్గా వద్ద ప్రార్థనలు చేశారు. ముఖ్యనాయకులకు, ప్రముఖులకు శాలువా పులమలలతో మహబూబ్ పటేల్ సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఏ.ఎం.సి డైరెక్టర్ మహబూబ్ పటేల్, మండల యూత్ అధ్యక్షులు అంజి ముదిరాజ్,తెలంగాణ



మలిదశ ఉద్యమ నేత కాశీ బస్వరాజ్ పాటిల్, మండల బీ.సి సెల్ అధ్యక్షులు యం. అంజయ్య ,ఇందూర్ సొసైటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్లు, చంద్రశేఖర్,సలీమ్, నాయకులు మాణిక్యం అసద్ పటేల్,సోషల్ మీడియా వారియర్ రాజీ రెడ్డి,ఎస్సి సెల్ మండల నాయకులు మెగులయ్య నాయకులు అశోక్ ,సంగమేశ్,నర్సింహ చారి,వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మామిడిపల్లి గ్రామ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారంలో జోరుగా బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలో బీజేపీ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పట్టభద్రులను స్వయంగా కలిసి కరపత్రాలను అందించి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్రాల అభివృద్ధి పీఎం నరేంద్ర మోడీ తోనే సాధ్యమవుతుందని అన్నారు. బిజెపి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు పల్నాటి శ్రీనివాస్, దోమడుగు రమేష్, పట్టభద్రులు ప్రవీణ్ కుమార్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# అటానమీ వ్యవస్థ అమలు వర్క్ షాప్



గజ్వేల్ మేజర్ న్యూస్ :గజ్వేల్ లోని స్థానిక గ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం రోజు కళాశాల ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో స్వయంప్రతిపత్తి(ఆటోనామస్)వ్యవస్థ అమలు వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిఖత్ అంజుమ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గోపాల సుదర్శనం హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్వయం ప్రతిపత్తి (ఆటోనామస్) వ్యవస్థ విధి విధానాలు, కార్యాచరణ, కొత్త కోర్సుల రూపకల్పన, సిలబస్ రూ పకల్పన, ఎగ్జామినేషన్ సిస్టం విధివిధానాలను కళాశాల అధ్యాపకులకు అవగాహన కల్పించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ గణపతి రావు, ఐక్యూఏసి %డ% ఆటోనమీ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్, అకడమిక్ కోఆర్డినేటర్ డా. కెప్టెన్ భవాని, ఎన్.సి.సి. కోఆర్డినేటర్ డా. మహేందర్ రెడ్డి, డా. అలివేలు, డా. మహేందర్, డా. రామచంద్రం, డా. విజయ్ భాస్కర్ రెడ్డి, డా.వెంకటేశ్వర్లు, డా. కవిత, లక్ష్మీ నరసయ్య, డా. అమల దేవి, మార్కండేయ, జ్యోతి, నరేష్, లావణ్య, శివ, శ్రీధర్, వెంకట రమణ, చాంద్, సాయి రమేష్, జబ్బర్, ఖలీల్, విద్యార్థులు, పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబన్నీ పరామర్శించిన

## : మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



గజ్వేల్ మేజర్ న్యూస్ : ఈరోజు గజ్వేల్ మండలంలోని కోమటి బండ గ్రామనికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఉబ్బని ప్రభాకర్ తండ్రి ఉబ్బని నర్సయ్య అకస్మాత్తుగా మృతి చెందడంతో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఈరోజు ప్యాక్స్ చైర్మన్ జే వెంకటేష్ గౌడ్ తో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఇటీవల పలు అనారోగ్య సమస్యలు సంభవించి మృత్యువాత పడటం పట్ల సానుభూతిని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో వారికి ధైర్యము చెప్పడం జరిగింది. పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని వారు పార్టీకి చేసిన సేవను గుర్తు చేయడం జరిగింది. వారిది నిరుపేద కుటుంబం కావడంతో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బారస మండల మాజీ వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, కోమటి బండమాజీ సర్పంచ్ శేఖర్, గ్రామా పార్టీ అధ్యక్షుడు భాస్కర్, దుర్గ రెడ్డి, మరియు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మా సమస్యలు పరిష్కరించండి సారు...



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ బీజేపీ %మీూ% ఫ్లోర్ లీడర్ శ్రీ. పాయల్. శంకర్ గారి నేత్రుత్వంలో ఈ రోజు కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ. దర్మేంద్ర ప్రధాన్ గారికి కలిసి సమగ్ర శిక్ష సమస్యలపై చర్చించడం జరిగింది సానుకూలంగా స్పందిస్తూ ఉద్యోగుల జీత భత్యాలు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోనే ఉంటాయి.అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సరియైన నివేదికతో వస్తే కేజీబీవీ మరియు సమగ్ర శిక్ష ఉద్యోగులకు ప్లే స్కేల్ అంశంలో 60% ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలపడం జరిగింది ఈయొక్క కార్యక్రమం లో రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు వి.అనిల్ చారి , పడాల రవీందర్ మాధవ్, శ్రీధర్ రెడ్డి, సురేందర్, సత్యనారాయణ,రాజిరెడ్డి,రమేష్, దీప్తి ప్రియాంక,బిందుశ్రీ, సంధ్య రాణి, ఉన్నారు.

# జర్నలిజం ముసుగులో బ్లాక్ మెయిల్ ప్రభుత్వ భూమి కబ్జా..!

**- పనిని బట్టి డబ్బులు డిమాండ్..? - రౌడీషీటర్ కేసైనా... మారని జర్నలిస్ట్..! - విసిగిపోతున్న అధికారులు, ప్రజలు**

పుల్కల్ మెజర్ న్యూస్.బీ జర్నలిజం పేరుతో ఎన్నో పేపర్ సంస్థలలో పనిచేస్తూ పాత్రికేయానికి మచ్చ తీసుకోస్తూ, తీసివేయగా మళ్లీ ఏదో ఒక పేపర్ సంస్థలో పనిచేస్తూ ఎంతోమంది అధికారులను, కాంట్రాక్టర్లను బెదిరిస్తూ బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు వసూలు చేస్తూ ఇవ్వకపోతే తప్పుడు వార్తలు రాసి లేనివి ఉన్నట్టు క్రియేట్ చేస్తూ, మండల జర్నలిస్ట్ కావడంతో చాలామంది ప్రజలు, అధికారులు భయంతో ఉంటున్నారు. గ్రామంలో నలుగురు తాగుబోతు యువకులను వెంబడి వేసుకొని ఏ ఆఫీస్ లో ఏం జరుగుతుందో తెలుసుకొని వారికి భయపెట్టి డబ్బులు వసూలు చేసి వారికి తాపుతూ ఉంటూ కాలం గడుపుతున్నారు. అభం శుభం తెలియని వారికి లేనిపోని మాటలు చెప్పి నమ్మించి బ్లాక్ మెయిల్ చేసి నట్టేట ముంచుతున్న ఒక జర్నలిస్ట్ తన ఆగడాలను ఏ విధంగా కొనసాగిస్తున్నడు యూట్యూబ్ లో పనిచేసే ఇద్దరు వ్యక్తుల అండతో మండలంలో జరిగే వివిధ అభివృద్ధి పనులపై కాంట్రాక్టర్ల పేరు తెలుసుకొని వారికి డబ్బులు డిమాండ్ చేయడం ఇవ్వకపోతే పేపర్ లో రాయడం పరిపాటిగా మారింది మాకెందుకులే ఈ లొల్లి అని అంతో ఇంతో ఇచ్చి దూరం ఉంటున్న వారు కొందరైతే డబ్బులు ఎందుకు ఇవ్వాలని అడిగిన వారిని పేపర్లో వ్రాసి పరువు తీయడం అతని వంతు. ప్రభుత్వ భూమి కబ్జా చేసిన కేసులో కూడా అరెస్టు చేసిన కేసులు అయిన మళ్లీ తాగుబోతు యు-వకులను పట్టుకొని ప్రభుత్వ భూమి కబ్జాకు పెడుతున్న అధికారులు భయంతో అటువైపు చూడడం లేదు ఈ విషయంపై జిల్లా అధికారులకు ఎంతమంది విన్నవించిన ఎన్ని కేసులు అయినా చివరకు రౌడీషీటర్ ఓపెన్ అయిన వినడం లేదు అంటే అతను ఎంత దిగజారి బతుకుతున్నారో చూసి ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు అధికారులకు ప్రజలకు తలనొప్పిగా మారిన ఈ బ్లాక్మెయిల్ జర్నలిస్టుపై అధికారులు పేపర్ సంస్థలు చర్యలు తీసుకోవాలని మండలంలోని కాంట్రాక్టర్లు అధికారులు ప్రజలు కోరుకుంటున్నారు.

# విద్యుత్ ఆర్టిజన్ల అరెస్టు పోలీస్ స్టేషన్‌కు తరలింపు



రామాయంపేట మేజర్ న్యూస్ : విద్యుత్ ఆర్టిజన్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం హైదరాబాద్ విద్యుత్ సౌద ముట్టడికి బయలుదేరుతున్న తరుణంలో ఆర్టిజన్లను నిజాంపేట పోలీసులు గురువారం ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులు ప్రతినిత్యం పనిచేయడం వల్లే నిరంతరం విద్యుత్ సరఫరా వస్తుందన్నారు. విద్యుత్ ఆర్టిజన్లను పర్మినెంట్ చేయాలని శాంతియుతంగా విద్యుత్ సౌదకు వెళ్తున్న తరుణంలో పోలీసులు అరెస్ట్ చేయడం దారుణమని మా ఆర్టిజన్లను పర్మినెంట్ చేసేంతవరకు ఈ పోరాటం కొనసాగిస్తామని ప్రభుత్వానికి వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిజన్లు గుడ్ల రాజు,బ్యాగరి చంద్రం,ప్రవీణ్,మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలిచిన ఛత్రపతి శివాజీ మహారాజ్

**- కుల మతాలకు అతీతంగా చక్కటి పాలన అందించిన శివాజీ మహారాజ్ - ముస్లింలను ప్రధాన పోస్టుల్లో నియమించిన శివాజీ**
**: గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి**

గజ్వేల్ మేజర్ న్యూస్ : ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలిచిన ఛత్రపతి శివాజీ మహారాజ్ శత్రువుల గుండెల్లో నిద్రించినట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ లో జరిగిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంత్యోత్సవాల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. మరాఠా యోధులు, కోట్లాదిమంది భారతీయుల ఆరాధ్య దైవంగా నిలిచిన ఆయన అన్ని వర్గాలను ప్రేమించినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా మొగలుల రాజ్యంపై దండెత్తిన శివాజీ తన ముఖ్య అనుచరులుగా, ప్రధాన పదవుల్లో ముస్లింలనే నియమించుకోవడం ప్రత్యేకతగా నిలుస్తుందని తెలిపారు. ఛత్రపతి శివాజీ అన్ని వర్గాల ఆరాధ్య దైవంగా నిలుస్తూ హిందూ ధర్మాన్ని ప్రపంచవ్యాప్తం జేసినట్లు చెప్పారు. భారతీయులకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన శివాజీ మహారాజ్ అడుగుజాడల్లో యువత నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్



మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మైనార్టీ సెల్ కాంగ్రెస్ జిల్లా నేత సమీర్, శ్రీ అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు డెక్కు శ్రీనివాస్ గుప్త, నాయకులు సుభాష్ చంద్రబోస్, శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, రాములు గౌడ్, రమేష్ గౌడ్, రాజు గౌడ్, సాంబయ్య గుప్త, డప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు ఉన్న వ్యక్తికి బిజెపి టికెట్ ఇచ్చింది : రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బిఆర్ఎస్ పార్టీలు లోపాయికర ఒప్పందాలు పెట్టుకున్నాయని. రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ మండిపడ్డారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ గార్డెన్ లో ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్య అతిథిగా జ్ఞానేశ్వర్ హాజరై మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ మాత్రం విద్యావంతుడైన నరేందర్ రెడ్డి కి ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలిపిందని అన్నారు. బిజెపి పార్టీ మాత్రం డబ్బులు ఉన్న వ్యక్తికి టికెట్ ఇచ్చి పోటీలో నిలిపిందన్నారు. బిజెపి అభ్యర్థి మారని పార్టీ అంటూ లేదు అని విమర్శించారు. బిజెపి అభ్యర్థిని గెలిపించేందుకు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలో పనిచేస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముదిరాజులను గుర్తించి కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్లే తాను చైర్మన్ అయ్యాను గుర్తు చేశారు. ఈ ఎన్నికలను ప్రతి కార్యకర్త ప్రతిష్టాత్మకంగా తీసుకొని కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిరెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు మల్లేశం, సుదర్శన్ గౌడ్, కృష్ణ, శ్రీనివాసరావు, నాయకులు నవీన్ గుప్తా, కమలాపుల్ సింగ్, లలిత నర్సింగ్ నాయక్ ,అశోక్ గౌడ్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో పని చేయించడం పై కలెక్టర్ సీరియస్ నారాయణఖేడ్ ఆర్ డి ఓ కు విచారణకు

**ఆదేశించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి... కంగ్టి ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల వసతి గృహంలో విద్యార్థులతో పని చేయించిన ఘటనపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి స్పందించారు. విద్యార్థులతో పనిచేయిస్తున్న సిబ్బందిపై కలెక్టర్ క్రాంతి ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులతో పని చేయించిన ఘటనకు సంబంధించి విచారణ జరిపి నివేదిక సమర్పించాలని నారాయణఖేడ్ ఆర్డిఓ అశోక్ చక్రవర్తి ని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో ఆర్డిఓ గురువారం కంగ్టి ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల కళాశాల వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించారు. చదువుకోడానికి వచ్చిన విద్యార్థులతో వసతి గృహంలో పని చేయించడంపై ఆర్డిఓ ఆగ్రహం వ్యక్తం చేసి, పూర్తి నివేదిక కలెక్టర్ కు అందజేయనున్నట్లు ఆర్ డి ఓ తెలిపారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డిఓ



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: కుకునూరుపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ బూతులను గజ్వేల్ ఆర్డిఓ చంద్రకళ,కుకునూరుపల్లి తాహసిల్దార్ సుజాతతో కలిసి పరిశీలించారు. ఆమె వెంట ఎంఈఓ బచ్చలి సత్తయ్య,ఆర్ఐలు సత్యనారాయణ,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థికి

## మద్దతుగా ఎన్నికల ప్రచారం



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల కేంద్రంలోగురువారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టభద్రులు ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వుట్కూరి నరేందర్ రెడ్డి, గెలుపుకు కృషి చేయాలని రామాయంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి,అసిఫ్ మోల్ సాబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ అభివృద్ధికి ప్రజలు పట్టం కడుతున్నారని. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని ఎమ్మెల్సీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మారుతీ,పంజా మహేందర్,నసీరుద్దీన్, వెంకటేష్ గౌడ్,రాజి రెడ్డి,అల్లాడి వెంకటేష్ వినయ్ సాగర్,అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 18న జిల్లా బ్రాహ్మణ సంఘం ఎన్నికలు



రామాయంపేట మేజర్ న్యూస్: వచ్చె మార్చి నెల 18వ తేదీ న తూప్రాన్ పట్టణంలో జిల్లా బ్రాహ్మణ సంఘం ఎన్నికలు నిర్వహించ నున్నట్లు ఎన్నికల ప్రధాన అధికారి సోమయాజుల రవీంద్ర శర్మ, సహాయ ఎన్నికల అధికారులు శాస్త్రుల మధుశ్రీ శర్మ, డి.జి .శ్రీనివాస శర్మ తెలిపారు. ఈ మేరకు ఇటీవల తూప్రాన్ పట్టణములో జరిగిన జిల్లా బ్రాహ్మణ సంఘం ఎన్నికల సన్నాహక సమావేశంలో సంగం బాధ్యులందరూ కలిసి ఎన్నికల అధికారుల ను నియమించుకోవడం జరిగిందనీ తెలిపారు. ఎన్నికలు సజావుగా సాగడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, నర్సాపూర్, మెదక్, తూప్రాన్ డివిజన్లకు సంబంధించిన సభ్యుల ఓటర్ లిస్ట్ ను ఆయా డివిజన్ అధ్యక్షులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అయితే ఇప్పటికే జిల్లా బ్రాహ్మణ సంఘం ఎన్నికలు పూర్తయ్యాయని, అధ్యక్షుడిగా శలాక రాజేశ్వర శర్మ ఎన్నికైనట్లు, ఎన్నికల అధికారుల ప్రకటన లాంచందనమే ఉందని ఒక పత్రికలో వచ్చిన వార్త పూర్తిగా అసత్యమని ఎన్నికల అధికారుల తో పాటుగా శలాక రాజేశ్వర శర్మ ప్రకటించారు. ఈ విషయంలో జిల్లా బ్రాహ్మణ సంఘం సభ్యులు ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రజాస్వామ్యబద్ధంగా జిల్లా ఎన్నికలు నిర్వహిస్తామని వారు హామీ ఇచ్చారు. ఆరోజు జిల్లా సంఘంలో సభ్యత్వం ఉన్నవారు ఎవరైనా పోటీ చేయవచ్చని తెలిపారు.

# సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాధించవచ్చు

## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాధించవచ్చు అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రైతులకు సూచించారు. గురువారం జిల్లా పాలన అధికారి క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ గ్రామ పరిసరాలలోని దడు వాయి నరసింహులు రైతు సాగు చేసిన పంట పొలాలను తానే స్వయంగా గట్లపై నడుచుకుంటూ పరిశీలించారు. ఏ పంటలు ఎక్కువగా సాగు చేస్తున్నారని రైతులను అడిగి తెలుసుకున్నారు. పంటల సంరక్షణకు తీసుకుంటున్న రక్షణ చర్యలను రైతులు ఆయనకు వివరించారు. రైతులతో కూర్చొని పంట దిగుబడి, వ్యవసాయ వివరాలను, సమస్యల గురించి రైతులతో కలెక్టర్ మాట్లాడి ఆరా తీశారు. సాగు నీటి వసతి ఎలా ఉంది.? విద్యుత్ సమస్యలు ఏమైనా ఉన్నాయా.? గ్రామాలలో తాగునీటి సరఫరా సరిగ్గా జరుగుతుందా.? వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ దడువాయి నరసింహులు వ్యవసాయ రైతు రెండున్నర ఎకరాలు కౌలుకు తీసుకుని వరి సాగు చేయడం జరిగిందని ఆ పంటను పరిశీలించడం జరిగిందని ముఖ్యంగా జిల్లాలో వరి పంటకు పురుగు సోకి నష్టం వాటిల్లే అవకాశం ఉన్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో వరి పంటనుపరిశీలించగా.సస్యరక్షణ చర్యలపై ఆరా తీయడం జరిగిందని



వ్యవసాయ అధికారులు నిత్యం రైతుల మధ్య ఉంటూ తగు సూచనలిస్తూ పురుగు మందులు పిచికారి చేసి పురుగు నివారణకు చేపట్టే చర్యలు పరిస్కరించాలని ఆదేశించారు జిల్లాలో ఎరువులు పురుగు మందులు కొరతలేదని, మండల వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల పంట పొలాలను సందర్శించి సస్యరక్షణ చర్యలు అధిక దిగుబడును సాధించే విధానాలపై రైతులుకు అవగాహన చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి

## : డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి . శంకర్




రామాయంపేట మేజర్ న్యూస్: రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ డిమాండ్ చేశారు. గురువారం నాడు నిజాంపేట్ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు పి.శంకర్ విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు 24- 25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో కేవలం 7 శాతం నిధులు కేటాయించి తమ హామీని తామే తుంగలో తొక్కిందన్నారు రానున్న బడ్జెట్ లోనైనా ఎన్నికల హామీ ప్రకారం 15 శాతం నిధులు కేటాయించి మాట నిలబెట్టుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కరువై విద్యార్థులు సమస్యల మధ్య చదువులు సాగిస్తున్నారని చెప్పారు .అసర్ నివేదిక ప్రకారం 5.4 శాతం పాఠశాలలో టాయిలెట్స్ లేవని 19 శాతం బడులు పాడుబడ్డాయన్నారు. పాఠశాల లో 27శాతం బాలికలకు మూత్రశాలల సౌకర్యం లేవని అసర్ నివేదిక స్పష్టంగా పేర్కొన్నాదన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అబ్ స్ట్రాక్ నివేదిక ప్రకారం 11.95 శాతం పిల్లలు డ్రాప్ అవుట్ గా మారి బడి బయట ఉన్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన అంతర్జాతీయ మోడల్ స్కూల్ లను ప్రతి మండల కేంద్రంలో ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గురుకులాలకు, సంక్షేమ వసతి గృహాలకు పక్కా భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, గురుకులాలలో ,సంక్షేమ వసతి గృహాలలో పౌష్టికాహారం అందించాలని కోరారు. ప్రభుత్వ విద్యాలయంలో నాణ్యమైన ,సమాన విద్యను అందించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను పరిరక్షించాలని కోరారు. బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని డిబిఎఫ్ పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని చేపట్టిందని తెలిపారు. ముఖ్యమంత్రికి విద్యార్థులు తల్లిదండ్రులు పోస్ట్ కార్డు రాసి ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి బి ఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్ ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు గురుకుల శ్రీనివాస్ తాజా మాజీ ఉపసర్పంచ్ కొమ్మాట బాబు బాబు, కమలేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టు మెట్రిక్ హాస్టల్ ఉద్యోగులకు కన్వెన్షన్ జీవో వర్తింపచేయాలి



సిద్దిపేట:మేజర్ న్యూస్: బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో ఔట్ సోర్సింగ్ విధానంలో పోస్టు మెట్రిక్ హాస్టల్ లో పని చేస్తున్న తమకు కన్వెన్షన్ జీవో వర్తించే విధంగా చేసి తమకు తమ జీతాలను ఇప్పించాలని బాధితులు కోరారు.గురువారం సిద్దిపేట పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశం వారు మాట్లాడుతూ బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో ఔట్ సోర్సింగ్ విధానంలో పోస్టు మెట్రిక్ హాస్టల్ లో 49 మంది వర్కర్స్ పనిచేస్తుండగా 28 మందికి మాత్రమే కంటిన్యూషన్ జీవో ఇచ్చారని మిగిలిన 21 మంది ఉద్యోగులకి వచ్చిన కంటిన్యూషన్ జీవో వర్తించేలా సంబంధిత బీసీ వెల్ఫేర్ మినిస్టర్,సంబంధిత జిల్లా అధికారులు కృషి చేసి ఈ సమస్య పైన పూర్తిస్థాయిలో విచారణ జరిపి సమస్య పరిష్కరించి ఉద్యోగుల్ని వెంటనే విధుల్లోకి తీసుకోవాల్సిందిగా రాష్ట్ర జేఏసీ,సిద్దిపేట జిల్లా జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర జేఏసీ చైర్మన్ పుల్లగుర్ల రాజిరెడ్డి,సిద్దిపేట జిల్లా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు పొన్నమల్ల యాదగిరి, జి.శ్రీకాంత్,ఈ.కృష్ణ,భిక్షపతి,లక్ష్మీ, కల్యాణి,యశోద,డి.జ్యోతి,ఎం.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# నేడు తూప్రాన్ కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాక



తూప్రాన్ మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ కేంద్ర మంత్రివర్యులు,రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు “జి. కిషన్ రెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రేపు 3 గంటలకు తూప్రాన్ లోని దేవి గార్డెన్స్ కి రానున్నారు కావున విజ్ఞులు, మేధావులు మరియు పట్టభద్రులు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబా, రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నరేందర్ చారి, సీనియర్ నాయకులు సంద ఐలయ్య యాదవ్, పురం మహేష్, కొత్తూరు నరేష్ గౌడ్,ముదిరాజ్, ప్రభాకర్ గౌడ్, హరిబాబు గౌడ్, కొత్తూరి మల్లేష్ గౌడ్, ఎర్ర కృష్ణ, మంచి గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు అందుబాటులో ఉండాలి

## రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి







మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గురువారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు. డాక్టర్ ల తోను, రోగులతో మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల కు మెరుగైన వైద్యం అందించాలనిఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు.డాక్టర్ తో వివిధ రకాల వార్డ్ లను కలెక్టర్ సందర్శించి రోగులను పలకరించారు.ఎలా ఉన్నారు, ఎక్కడినుండి వచ్చారు, వైద్యం అందుతున్నదా, డాక్టర్ లు వస్తున్నారా, , అని అడిగి తెలుసుకున్నారుకలెక్టర్ వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సిబ్బంది, తదితరులున్నారు.

# నర్సాపూర్లో బీవీ రాజు ఇన్ట్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో 'బాహ సే ఇండియా 2025' ప్రారంభం

**- ఘనంగా పదో వార్షికోత్సవ వేడుకలు - వోల్వో, డైమ్లర్, ఏవీఎల్, అల్టైర్, టాటా మోటార్స్ వంటి ప్రముఖ ఆటోమోటివ్ సంస్థలు హాజరు**




నర్సాపూర్ మేజర్ న్యూస్ : నర్సాపూర్ పట్టణంలోని బివి రాజు ఇంజనీరింగ్ కళాశాలలో ఈబా హా సే ఇండియా పోటీలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఇంజినీరింగ్ సృజనాత్మకత, అద్భుత ప్రదర్శనకు నిలయమైన 'బాహ సే ఇండియా 2025' మెదక్ జిల్లా నర్సాపూర్లో గల బీవీ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ముఖ్య అతిథి రెనాల్ట్ నిస్సాన్ టెక్నాలజీ, బిజినెస్ సెంటర్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ (హ్యూమన్ రిసోర్సెస్) సిమోనా అడెలినా పోపోవిసీ ప్రారంభించారు. గౌరవ అతిథులుగా శ్రవణ్ కుమార్, టెరిటరీ మేనేజర్, బీపీసీఎల్, హైదరాబాద్బీ మయాంక్ ధింగ్రా, అసిస్టెంట్ ఎడిటర్, ఆటోకార్ ప్రొఫెషనల్బీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. బాలరాజు సుబ్రహ్మణ్యం, అధ్యక్షుడు, నిర్వాహక కమిటీ, బాహ సే ఇండియాబీ రవిచంద్రన్ రాజగోపాల్, వైస్ చైర్మన్, శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీబీ డాక్టర్ కె.సి. వోరా, సలహాదారు, బాహ సే ఇండియాబీ మనోనీత్ సింగ్, జాయింట్ కన్వీనర్, బాహ సే ఇండియాబీ ప్రణవ్ ఖటేకర్, కో-కన్వీనర్, బాహ సే ఇండియాబీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ప్రతిష్టాత్మక అంతర్ కళాశాలల ఈవెంట్ సొసైటీ ఆఫ్ ఆటోమోటివ్ ఇంజినీర్స్ (ఎస్ఏఈ), శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ సహకారంతో ఎస్ఏఈ బాహ సే ఇండియాతో కలిసి నిర్వహిస్తుంది. ఈ ఏడాది బాహ సే ఇండియా పదో వార్షికోత్సవాన్ని జరుపుకుంటుంది.







విద్యుత్ వాహనాల అభివృద్ధికి, స్థిరమైన ఇంజినీరింగ్కు మార్గదర్శిగా నిలిచిన ఈ విభాగం, దేశవ్యాప్తంగా యువ ఇంజినీరింగ్ ప్రతిభను ప్రోత్సహించే ఒక గొప్ప వేదికగా మారింది. విద్యుత్ ఆధారిత ఆల్-టెర్రైన్ వాహనాల (ఏటీవీల) రూపకల్పన, తయారీ, పనితీరును పరీక్షించే ఈ పోటీ దేశంలోని ప్రతిభావంతులైన యువ ఇంజినీర్లకు అసాధారణ వేదికగా నిలుస్తుంది.

ఈ సందర్భంగా రెనాల్ట్ నిస్సాన్ టెక్నాలజీ, బిజినెస్ సెంటర్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ (హ్యూమన్ రిసోర్సెస్) సిమోనా అడెలినా పోపోవిసీ మాట్లాడుతూ రెనాల్ట్ నిస్సాన్లో డైవర్సిటీ, సమానత్వం, అంతర్గతతను ప్రోత్సహించడానికి నిబద్ధతతో ఉన్నామన్నారు. గడచిన కొన్ని సంవత్సరాలుగా బాహ సే పోటీల్లో మహిళా ఇంజినీర్ల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ.. మోటార్ స్పోర్ట్స్, మొబిలిటీ రంగంలో ముందుకు రావడానికి ఉత్సాహ పరుస్తున్నామని చెప్పారు. ఈ ప్రయత్నంలో భాగంగా 'ఆల్ గర్ల్స్ టీమ్ అవార్డ్' ద్వారా బాహ సే మహిళా ఇంజినీర్ల వినూత్న ఆలోచనలు, పట్టుదల, ప్రతిభను గౌరవించడం మాకు గర్వకారణంగా ఉందన్నారు. బాహ సే ఇండియా పోటీదారులు తమ ప్రతిభతో రానున్న తరాలకు మార్గదర్శకులవుతుండటం చూస్తున్నామన్నారు. బాహ సే ఇండియా ఉన్నత విద్యార్థులు రెనాల్ట్ నిస్సాన్ టెక్లో కీలక పాత్రలు పోషిస్తున్నారన్నారు.

ఈ సందర్భంగా బాహ సే ఇండియా నిర్వాహక కమిటీ అధ్యక్షుడు బాలరాజు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ పద్దెనిమిదో సంచిక ఎంతో ప్రత్యేకం అన్నారు. ఇప్పుడు పదో వార్షికోత్సవాన్ని పూర్తి చేసుకుంటుందని చెప్పారు. 2015లో కేవలం 8 జట్లతో ప్రారంభమైన ఈ బాహ సే ఇప్పుడు 85 పైగా జట్లు పోటీ పడే స్థాయికి ఎదిగిందన్నారు. మొదట్లో ఒకే ఒక విభాగంలో పోటీ మొదలైందన్నారు. ఇప్పుడు అనేక విభాగాలను కలిగి ఉన్న బహుముఖ వేదికగా రూపాంతరం చెందిందన్నారు. విశేషమైన వృద్ధి, స్థిరమైన మొబిలిటీ, వినూత్నత, ఇంజినీరింగ్ ప్రాముఖ్యత పట్ల ఈ ఈవెంట్ నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. ఈ పోటీ యువ ఇంజినీర్లను సవాళ్లను స్వీకరించడానికి, స్ఫూర్తిని పొందడానికి ప్రేరేపిస్తుందని చెప్పారు.

ఈ సందర్భంగా శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి ఆదిత్య విస్సం మాట్లాడుతూ బాహసే ఇండియా ఎప్పుడూ యువ ఇంజినీరింగ్ ప్రతిభకు గొప్ప వేదిక అన్నారు. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్కు రెండోసారి ఆతిథ్యం ఇవ్వడం గర్వంగా ఉందన్నారు. ఈ ఏడాది ఈ బాహ సే 85 పైగా జట్లతో గరిష్ట స్థాయికి చేరుకుందన్నారు. ఇది నిజంగా అద్భుతం అన్నారు.

ఈ సందర్భంగా బీపీసీఎల్ హైదరాబాద్ టెరిటరీ మేనేజర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ బాహ సే ఇండియాతో బీపీసీఎల్ భాగస్వామ్యం అద్భుతమన్నారు. దేశంలోనే ఉత్తమమైన ప్రీమియం ఇంధనం స్పీడ్ ని పోటీ జట్లకు అందించడమే కాకుండా, ఈవెంట్కు ప్రముఖ అవార్డులు అందిస్తూ, అన్ని ఇంధన అవసరాలను (పెట్రోల్, డీజిల్) తీర్చడం ద్వారా మద్దతు ఇస్తున్నామన్నారు. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్ కోసం మా అంకితభావాన్ని చూస్తే గర్వంగా ఉందన్నారు. బాహ సే ఇండియా స్థానిక, జాతీయ స్థాయిలో ప్రాచుర్యంలోకి తీసుకువచ్చేందుకు మాకు అండగా ఉన్న మీడియా మిత్రులకు బీపీసీఎల్ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఆటోలివ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ శివకుమార్ సుధాచంద్రన్ను సేఫ్టీ అంబాసిడర్గా, దీప్తి సింగ్ను డైవర్సిటీ అంబాసిడర్గా నియమించారు. ఈ సందర్భంగా దీప్తి సింగ్ మాట్లాడుతూ బాహ సే ఇండియాలో డైవర్సిటీ రేషియో 2024లో 17 శాతం ఉండగా, 2025లో 24 శాతం పెరిగిందన్నారు. 2026 నాటికి 35 శాతం లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. మహిళా ఇంజినీర్ల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు, ప్రోత్సహించేందుకు ఈవెంట్ విశేష కృషి చేస్తుందన్నారు.

ఈ సందర్భంగా బాహ సే ఇండియా కన్వీనర్ వినోద్ కుమార్ బాలసుబ్రమణియన్ మాట్లాడుతూ బాహ సే ఇండియా ఒక పోటీ మాత్రమే కాదన్నారు. ఇది యువ ఇంజినీర్లు తమ అభిరుచిని వృత్తిగా మార్చుకునే ప్రేరణాత్మక వేదిక అన్నారు. హెచ్ఆర్ మీట్ ద్వారా విద్యార్థులను పరిశ్రమకు అనుసంధానించే ఒక వేదికగా రూపొందించామని చెప్పారు. తద్వారా తగిన నైపుణ్యాలు, అవకాశాలతో తమ వృత్తిలో ముందుకెళ్లగలుగుతారని తెలిపారు.

బాహ సే ఇండియా ప్రపంచ స్థాయి టెక్నాలజీ విప్లవానికి వేదిక మారింది. బాహ సే ఇండియా ఎంతో మంది యువ ఇంజినీర్ల ప్రతిభను ప్రపంచస్థాయి పరిశ్రమలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అలాంటి ఒక విజయగాథ పరశురామ్ పాకాది.. 2007లో మొదటి బాహ సే ఇండియా ఎడిషన్లో హైదరాబాద్ నుంచి పాల్గొన్న పరశురామ్ పాకా ఈ వేదిక ద్వారా గొప్ప ప్రయాణాన్ని ఆరంభించారు. తన పరిశ్రమలో వినూత్న టెక్నాలజీలను అభివృద్ధి చేయడంలో ప్రముఖంగా నిలిచారు. గ్రావ్టన్ మోటార్స్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ పరశురామ్ పాకా తన శాస్త్ర సాంకేతిక వ్యాపార ప్రయాణాన్ని బాహ సే ఇండియాలో ప్రారంభించారు. ఇప్పుడు బాహ సే ఇండియా 2025లో 'స్టార్ట్-అప్ అంబాసిడర్'గా సేవలు అందిస్తున్నారు.

ఈ సందర్భంగా పరశురామ్ పాకా మాట్లాడుతూ గ్రావ్టన్ మోటార్స్లో ఎలక్ట్రిక్ వాహనాల పనితీరు, స్థిరత్వం రెండింటికీ సమానంగా భవిష్యత్తు కలిగి ఉన్నామన్నారు. బాహ సే ఇండియా 2025లో స్టార్ట్-అప్ అంబాసిడర్గా ఈ ఆలోచనను కొత్త తరం ఇంజినీర్లతో పంచుకుంటూ, స్వచ్ఛమైన, హరితమైన రేపటి కోసం వినూత్న పరిష్కారాలను రూపొందించేందుకు ప్రేరేపించడం మా లక్ష్యమన్నారు. సంస్థలు, యువ ఇంజినీర్లు కలిసి పని చేస్తే, స్థిరమైన రవాణాకు మార్గదర్శకంగా నిలవగలమన్నారు.

ఈ ఈవెంట్లో పాల్గొనే జట్లు విజయం సాధించేందుకు వివిధ దశల్లో కఠినమైన పరీక్షలు కలవు. మొదటి రోజు సాంకేతిక నిర్ధారణ, బ్రేక్ టెస్ట్ ఉన్నాయి. తదుపరి దశలో డైనామిక్ ఈవెంట్స్ కలవు. యాక్సిలరేషన్, మాన్యువరబిలిటీ, స్లెడ్-పుల్, సస్పెన్షన్, ట్రాక్షన్ ఉన్నాయి. తదుపరి ఈవెంట్స్ ఫైనల్స్ ఇందులో డిజైన్, సీఏఈ (కంప్యూటర్ ఎయిడెడ్ ఇంజనీరింగ్), ఖర్చు విశ్లేషణ, విక్రయ ప్రదర్శన, స్థిరత %ఆ% వినూత్నత ఉన్నాయి.

ఈ సమస్త శ్రమకు ఫిబ్రవరి 23న జరిగే నాలుగు గంటల పరీక్ష అయిన 'ఎండ్యూరెన్స్ రేస్'. ఈ రేస్లో జట్లు తమ ఏడాది పొడవునా కృషిని ట్రాక్పై పరీక్షించుకుంటాయి. బాహ సే ఇండియా 'ద్రోణాచార్య' అనే ప్రత్యేక కార్యక్రమం ఉంటుంది. ఇందులో పరిశ్రమ, విద్యారంగ నిపుణులు ఉత్తమ ఫ్యాకల్టీ అడ్వైజర్లను గుర్తించి, గౌరవిస్తారు.

ఈ కార్యక్రమంలో ఆటోకార్ ప్రొఫెషనల్, అసిస్టెంట్ ఎడిటర్ మయాంక్ ధింగ్రా, శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, బాహ సే ఇండియా అడ్వైజర్ డాక్టర్ కేసీ వోరా, బాహ సే ఇండియా జాయింట్ కన్వీనర్ మనోనీత్ సింగ్, కో కన్వీనర్ ప్రణవ్ ఖటేకర్ కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ దుబే డీజీఎం కాంతారావు మేనేజర్ పాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాయవరం ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: మాతృభాషపై మంచి పట్టు సాధించగలిగితే అభ్యసన,పూర్తి స్థాయి అవగాహన ఏర్పడుతుందన్నారు.ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు.కుకునూరుపల్లి మండల పరిధిలోని రాయవరం ప్రాథమిక పాఠశాలను గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు,విద్యార్థులకు సాధన చేయించాలని సూచించారు.మాతృభాషపై మంచి పట్టు సాధించగలిగితే ఆంగ్ల భాష అభ్యసన,పూర్తి స్థాయి అవగాహన ఏర్పడుతుందన్నారు. ప్రతి పాఠశాలలో ప్రతి ఉపాధ్యాయుడు,విద్యార్థి అభ్యసనా స్థాయిని తెలుసుకుని తగిన రీతిలో బోధించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్య పథకాలకు విరివిగా రుణాలు ఇవ్వాలి : ట్రైని కలెక్టర్ మనోజ్

**- ట్రైనీ కలెక్టర్ అధ్యక్షతన డిసిసి డిఎల్ఆర్సి సమావేశం.**
**- ఎస్సీ కార్పొరేషన్ ఎస్సీ కార్పొరేషన్ యూనిట్ల రౌండింగ్ పనులు వేగవంతం చేయాలి.**
**- స్వయం సహాయక సంఘాలకు రుణాలు విరివిగా మంజూరు చేయాలి.**






సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....ప్రభుత్వ ప్రాధాన్య పథకాలకు విరివిగా రుణాలు అందజేయాలని సంగారెడ్డి జిల్లా ట్రైనీ కలెక్టర్ మనోజ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ట్రేని కలెక్టర్ మనోజ్ అధ్యక్షతన జిల్లాస్థాయి బ్యాంకర్స్ కమిటీ (డిసిసి) డిఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్బిఐ ఏజీఎం దేబోజిత్ బారువా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యాంకర్ల ను ఉద్దేశించి ట్రైనీ కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో, డిసెంబర్ 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ బ్యాంకుల ద్వారా అందజేసిన వ్యవసాయ ,వ్యవసాయేతర రుణాల వివరాలు, ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన యూనిట్లు, గ్రౌండింగ్ అయిన యూనిట్లు, మహిళా స్వయం సహాయక సంఘాలకు అందజేసిన రుణాల వివరాలు టార్గెట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రాధాన్య అంశాలకు బ్యాంకర్లు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాల కుటుంబాల్లో మార్పులు తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన యూనిట్ల గ్రౌండింగ్ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువకులకు ప్రభుత్వ మంజూరు చేసిన స్వయం ఉపాధి పథకాలకు విరివిగా రుణాలు అందజేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలన్నారు. వ్యవసాయ వ్యవసాయతర రుణాలు విరివిగా మంజూరు చేయాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అన్ని రకాల రుణాలకు సంబంధించిన టార్గెట్ ను సకాలంలో పూర్తయ్యేలా బ్యాంకర్లు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ రీజినల్ మేనేజర్ సూర్య ప్రకాష్ యూబీఐ రీజినల్ మేనేజర్ వికాస్ కుమార్ నాబార్డ్ ఏజీఎం కృష్ణ తేజ నాబార్డ్ ఎల్డీఎం గోపాల్ రెడ్డి, సీఈవో జానకి రెడ్డి, పి డి ఆర్ డి ఓ జ్యోతి, పిడి మెప్మా గీత, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ రామాచారి, సంబంధిత జిల్లా అధికారులు, వివిధ బ్యాంకు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# భీమా చట్ట సవరణ బిల్లు 2024ను వ్యతిరేకించాలి

**: ఎల్ఐసి ఏఐఐఈఏ అధ్యక్షురాలు తిరుమల దేవి, - భీమ ప్రీమియంపై జీఎస్టీ రద్దు చేయాలి - బీహెచ్ఈఎల్ ఎల్ఐసి కార్యాలయం ముందు ఉద్యోగుల నిరసన.**

పటాన్ చెరు మేజర్ న్యూస్: భీమా చట్ట సవరణ బిల్లు 2024ను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఎల్ఐసి బీహెచ్ఈఎల్ బ్రాంచ్ ఏఐఐఈఏ అధ్యక్షురాలు తిరుమల దేవి,ప్రధాన కార్యదర్శి గీత స్వామినాథన్, ఉమెన్ సబ్ కమిటీ సభ్యురాలు ఉమా సుబ్రమనియన్ డిమాండ్ చేశారు.భీమా చట్ట సవరణ బిల్లు 2024ను వ్యతిరేకిస్తూ గురువారం బీహెచ్ఈఎల్ ఎల్ఐసి







కార్యాలయం ఎదుట ఏఐఐఈఏ ప్రధాన కార్యదర్శి గీత స్వామినాథన్, అధ్యక్షురాలు తిరుమల దేవి, ఉమెన్ సబ్ కమిటీ మెంబర్ ఉమా సుబ్రమనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఒక గంట సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ఐసిలో సీఐ త్రీ, సీఐ ఫోర్ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసిలో అతి పెద్ద ఉద్యోగుల సంఘం అయిన ఏఐఐఈఏకు గుర్తింపు ఇవ్వాలని కోరారు. బీమా ప్రీమియంపై జిఎస్టి రద్దు చేయాలని అన్నారు. భీమా రంగంలో విదేశీ పెట్టుబడి పరిమితి 74 శాతం నుంచి 100 శాతం పెంచడం, భీమ కంపెనీలకు కంపోసిట్ లైసెన్స్ ల జారీ, భీమ నిధుల మళ్లింపు, కమిషన్ చెల్లింపుల్లో అస్పష్టత, పాలసీదారుల డేటా రక్షణ లేకపోవడం, మూలధనంలో లోటు వంటి అనైతిక ప్రమాదాలను వ్యతిరేకిస్తూ సమ్మెను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ రంగ భీమా పరిశ్రమ రక్షణ కోసం జరిగే ఈ పోరాటంలో ప్రజలందరూ భాగ్య స్వాములు కావాలని, ఉద్యమానికి మద్దతు అందించాల్సిందిగా ఈ సందర్భంగా వారు కోరారు.

# పేకాట స్థావరం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, చేర్యాల పోలీసుల దాడి

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్రిముస్త్యాల గ్రామంలో బుదెగం బాల్ రెడ్డి, వ్యవసాయ పొలం వద్ద కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, చేర్యాల పోలీసులు వెళ్లి రైడ్ చేసి 06 వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 2,107/- వేల రూపాయలు, 05 మొబైల్ ఫోన్లు, 6 మోటార్ సైకిళ్ళు మోటార్ స్వాధీనం చేసుకున్నారు.చేర్యాల పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. పేకాట ఆడినవారి పేర్లు 1 జంగని రాజు.2 తురాయి కిషన్ గౌడ్.3 సారా జనార్ధన్.4 జంగని రవి.5 చామంతుల రమేష్.6 కంటే శ్రీనివాస్.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, చేర్యాల పోలీసుల మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని



సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## బీరంగూడ గుట్ట మహాశివరాత్రి మహోత్సవములు ఏర్పాట్లు పరిశీలించిన సంగారెడ్డి ఆర్డిఓ, రవీందర్ రెడ్డి.

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....ఆమీన్ పూర్ మున్సిపాలిటీ మరియు మండలంలో గల బీరంగూడ గుట్ట పైన గల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం, మహా శివ రాత్రి మహోత్సవం ఏర్పాట్లను గురువారం మారు సంగారెడ్డి ఆర్టీవో పరిశీలించరు మరియు శివరాత్రి రోజు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా మరియు పండుగ వాతావరణంలో ఎలాంటి అవంచానియా ఘటనలు లేకుండా చూసుకోవాలి అని దేవాలయ కార్య నిర్వహణధికారి ఉప్పాల శశిధర్ కి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆర్డిఓ దేవాలయం మొత్తం రాగ నాని పరిశీలించారు. ప్రతి ఒక్క భక్తునికి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆలయ చైర్మన్ బైసా సుధాకర్ కి సూచచిండం జరిగింది. ఈ కార్యక్రమం లో అమీన్ పూర్ తహసీల్దార్ హరి ప్రసాద్ , ఆలయ అర్చక బృందం పాల్గొని పేద ప్రసాదు ఆడియో రవీందర్ రెడ్డి కి అందజేశారు.




## నాగిరెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించిన ములుగు ఎస్ఐ విజయ్ కుమార్

గజ్వేల్ మేజర్ న్యూస్ : రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలని సూచించారు. ప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు. ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హ్లైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.



# ఇంటి బిల్లులను సకాలంలో చెల్లించాలి

**– తూప్రాన్ మున్సిపాలిటీకి అభివృద్ధికి సహకరించాలి**

**: తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి**



తూప్రాన్: మేజర్ న్యూస్: . తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని బిల్లులను వెంటనే చెల్లించి తూప్రాన్ మున్సిపాలిటీకి సహకరించాలని తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూప్రాన్ మున్సిపాలిటీలో మొండిపద్దులు వెంటనే చెల్లించి మున్సిపాలిటీకి ప్రజలు సహకరించాలని సకాలంలో చెల్లించి తూప్రాన్ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రజలను కోరారు.

# షీ టీం సేవలపై విద్యార్థినులకు అవగాహన



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : స్థానిక ఎస్సై శంకర్ ఆధ్వర్యంలో గురువారం బాలికల ఉన్నత పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు ఈ సందర్భంగా స్థానిక ఎస్సై శంకర్ మాట్లాడుతూ సమాజంలో బాలికలు మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై సి టీం సభ్యులను ఎలా సంప్రదించాలన్న దానిపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హెట్రో యూనిట్ 1 పరిశ్రమలో అగ్ని ప్రమాదం -ఇద్దరు కార్మికులకు స్వల్ప గాయాలు

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజిపల్లి పారిశ్రామికవాడలోనీ హెట్రో యూనిట్ 1 గురువారం సాయంత్రం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. పరిశ్రమలోని హెచ్ బ్లాక్, ఏ ఎన్ ఎఫ్ డి ఏరియాలో ఒక్కసారిగా అగ్ని ప్రమాదం సంభవించింది. ఆ సమయంలో అక్కడ పని చేస్తున్న ఇద్దరు కార్మికులకు స్వల్ప గాయాలు అయ్యాయి. వెంటనే అప్రమత్తమైన యాజమాన్యం గాయపడ్డ వారిని గుట్టు చప్పుడు కాకుండా ఆసుపత్రికి తరలించారు. కాగా ఇదే పరిశ్రమలో గత ఆరు నెలల క్రితం అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడం గమర్నహం. పరిశ్రమలో భద్రతా ప్రమాణాల లోపం వల్లే తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని స్థానికులు కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పది నెలలకే సీసీ రోడ్డు పగుళ్లు



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: ఒకసారి సీసీ రోడ్డు నిర్మిస్తే అక్కడి నేల స్వభావాన్ని బట్టి ఇంజనీరింగ్ ప్రమాణాల ప్రకారం కనీసం పదేళ్లయినా మన్నికగా ఉండాలి. కానీ కుకునూరుపల్లి మండల కేంద్రంలోని వేద పాఠశాల కు వెళ్లే దారిపై నిర్మించిన సీసీ రోడ్లు పది నెలలకే పగుళ్లు ఏర్పడుతున్నాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఏటా లక్షల రూపాయల నిధులను కేటాయిస్తున్నారు.కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలను మరిచి ఇష్టానుసారంగా వేసిన సిసి రోడ్డు పగుళ్లు,రావడంతో గ్రామస్థులు వాపోతున్నారు.సిసి రోడ్ పై అధికారుల స్పందించి సీసీ రోడ్డు యొక్క పగుళ్లు నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# కలెక్టరేట్ ఎదుట దద్దరిల్లిన నిరసనలు

## ప్యారా నగర్ లో తక్షణమే పనులను నిలిపివేయాలని జేపీసీ సభ్యుల డిమాండ్



గుమ్మడిదల మేజర్ న్యూస్:గుమ్మడిదల మండలం ప్యారా నగర్ లో డంప్ యార్డ్ ఏర్పాటు చేయవద్దని కోరుతూ డంపు యార్డు వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు గురువారం నిరసన చేపట్టారు. ప్రధాన ద్వారం ముందు బైఠాయించి ప్లకార్డులను ప్రదర్శించారు. జీహెచ్ఎంసీకి సంబంధించిన డంప్ యార్డ్ ప్యారానగర్ లో ఏర్పాటు చేయవద్దని నినాదాలు చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. డంపు యార్డు ఏర్పాటు తర్వాత వచ్చే పర్యవసానాలు దృష్టిలో ఉంచుకొని తక్షణమే డంపు యార్డ్ ఏర్పాటు పనులను నిలిపివేయాలని గ్రామస్తులు జేఏసీ ఆధ్వర్యంలో ముక్తకంఠంతో ఆహాకారాలు వ్యక్తం చేశారు. ఈ జేఏసీ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, బాల్ రెడ్డి, యువజన నాయకులు విజయరామకృష్ణ, ఉదయ్ కుమార్, రైతులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కడవెరుగు గ్రామంలో కాంగ్రెస్ మహిళా నూతన కమిటీ ఏర్పాటు



చేర్యాల మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కడవెరుగు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు మహిళల కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో పాటు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర మహిళలకు కాంగ్రెస్తో మహిళలకు అండగా నిలుస్తూ రేపు రాబోతున్న రోజుల్లో ఎలక్షన్లలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి మహిళలతో కమిటీ ఏర్పాటు చేసుకొని సంక్షేమ పథకాలు మహిళల్లోకి వెళ్లేందుకు విస్తృతంగా జిల్లా వైస్ ప్రెసిడెంట్ దాసరి కళావతి మండల అధ్యక్షురాలు రేకులపల్లి విజయలక్ష్మి ఉపాధ్యక్షురాలు శెట్టి పుష్ప వీరి ఆధ్వర్యంలో కడవెరుగు గ్రామంలో మహిళలతో కలిసి నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది కమిటీ అధ్యక్షురాలుగా ఎన్నుకోబడిన ఇప్పల రజిత అధ్యక్షురాలు పిట్టల కనకవ్వ ఉపాధ్యక్షురాలు కార్యదర్శి కొమ్ముల బాలమని గ్రామ బూత్ అధ్యక్షురాలు పాముకుంట వసంత కార్యవర్గ సభ్యులు పిల్లి ఉపేంద్ర దొడ్డి మంజుల పిట్టల కనుకవ్వ కొమ్ముల లలిత గుజ్జు బుధమ్మ తదితరులు మహిళలు పాల్గొనడం జరిగింది.

# మృతురాలు ఆలియా బేగం కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా ఎస్పీ

## ఎలాంటి సమస్యలున్న నేరుగా నాతో మాట్లాడొచ్చు.. భాదిత కుటుంబానికి అండగా ఉంటాం

## : జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపీఎస్



మునిపల్లి మేజర్ న్యూస్ : మునిపల్లి మండలం, అంతారం గ్రామం నందు మృతురాలు ఆలియా బేగం కుటుంబాన్ని గురువారం నాడు పరామర్శించిన జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. తేది: 11-02-2025 నాడు రాత్రి 7:30 గంటల సమయంలో మునిపల్లి మండలం, అంతారం గ్రామంలో మహ్మద్ ఇస్మాయిల్ మరియు కొల్లూరి వీరా రెడ్డి, విజయ్ రెడ్డిల మద్య జరిగిన గొడవలో విడిపించడానికి అడ్డుగా వెళ్ళిన ఇస్మాయిల్ కూతురు ఆలియా బేగం, వయస్సు: 15 సంవత్సరాలు ప్రమాదవశాత్తు గాయపడి, చికిత్స పొందుతూ తేది: 16.02.2025 నాడు మరణించడం జరిగింది. ఆమె అకాల మరణం వారి కుటుంబానికి తీరని లోటు అని, ఆమె మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఇందుకు కారణమైన నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేసి జుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని అన్నారు. మృతురాలు ఆలియా బేగంపైన వారికి ఎలాంటి కక్షలేదని, కేవలం ప్రమాదవశాత్తు జరిగిన ఘటనగా భావించాలని ఎస్పీ అన్నారు. ఇట్టి విషయమై ఎవరైనా సామాజిక మాద్యమాలలో రెచ్చగొట్టే విధంగా పోస్ట్ లు పెట్టిన, వ్యాక్యలు చేసిన అట్టి వ్యక్తులపై చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశం నందు ఎస్పీ వెంబడి సంగారెడ్డి డియస్పీ సత్యయ్య గౌడ్, కొండాపూర్ ఇన్స్పెక్టర్ డి. వెంకటేష్, మునిపల్లి ఎస్పీ రాజేష్ నాయక్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సాహితీ హాస్పిటల్లో ఉచిత

## న్యూరో, ఆర్థో, డయాబెటిక్ వైద్య శిబిరం



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి పట్టణంలోని ప్రముఖ సాహితీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నేడు ఉచిత న్యూరో, ఆర్థో, డయాబెటిక్ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రాము సాహితీ వెల్లడించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ శిబిరంలో నరాల సమస్యలు, ఎముకల నొప్పులు, షుగర్, బీపీ వంటి సమస్యలపై నిపుణులైన వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించనున్నారు. సంగారెడ్డి పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, శిబిరంలో పాల్గొని తమ ఆరోగ్య సమస్యలకు తగిన సలహాలు, చికిత్స పొందవచ్చని ఆయన తెలిపారు.

# హెల్మెట్ దరిస్తేనే ఆర్టీవో కార్యాలయంలోనికి అనుమతి : సిద్దిపేట జిల్లా రవాణా శాఖ




సిద్ధిపేట:మేజర్ న్యూస్: రోడ్డు భద్రతా నియమాలు పాటించి హెల్మెట్ ధరించడం వల్ల మన ప్రాణానికి రక్షణగా నిలుస్తుందని సూచించారు మోటర్ వెహికల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ.గురువారం రవాణా శాఖ కార్యాలయం ప్రధాన గేట్ వద్ద కార్యాలయంలోకి వచ్చే మోటర్ వాహనదారులను హెల్మెట్ ధరించకుండా వచ్చిన వారిని హెల్మెట్ యొక్క ప్రాధాన్యత,ట్రాఫిక్ నియమాలపై వారికి పలు సూచనలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్టీవో కార్యాలయానికి వచ్చిన వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచిస్తూనే ప్రయాణం ఎంత ముఖ్యమో గమ్యస్థానం చేరడం కూడా అంతే ముఖ్యమని మోటార్ సైకిల్ పై ప్రయాణం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లోనూ హెల్మెట్ ధరించకుండా ప్రయాణం చేయవద్దని సూచించారు.మన మీద మన కుటుంబం ఆధారపడి ఉంటుందని మన ప్రాణానికి నష్టం జరిగితే కుటుంబం పెద్దదిక్కు కోల్పోతుందనే స్పృహతో ప్రతి ఒక్కరూ మోటార్ సైకిల్ కు సంబంధించిన అన్ని దృవపత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని కోరారు.ఈ నెలలో జిల్లా వ్యాప్తంగా జరిగిన ప్రమాదాల్లో హెల్మెట్ ధరించక పోవడం వల్ల 45 మంది మృతి చెందారని గుర్తు చేశారు. నిత్యం రోడ్డు ప్రమాదాల ద్వారా ఎంతో మంది ద్విచక్ర వాహన దారులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందుతున్నారని దానికి ప్రధాన కారణం వారు హెల్మెట్ ధరించకపోవడంవల్ల ప్రాణాలను కోల్పోతున్నారని రవాణా శాఖ అధికారులు ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని చేసినా చేస్తున్న సూచనలను తూచా తప్పకుండా పాటించాలని కోరారు.వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కోసం ఆర్టీవో కార్యాలయానికి వచ్చే సమయంలో తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు.

# సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి అవగాహన

- విద్యార్థి దశ కీలకం జీవితంలో మళ్లీ ఎప్పుడు రాదు
- అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు
- మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం
- మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత

: గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి



గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ మండలం గౌరారం ఎం జె పి టి బి సి డబ్ల్యూ విద్యార్థినిలకు మహిళల రక్షణ చట్టాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి, గజ్వేల్ షీటీమ్ బృందం భరోసా సిబ్బంది. ఈ సందర్భంగా గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, మాట్లాడుతూ చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. కష్టపడి చదవాల్సిన వయస్సులో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు. కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. నూతన చట్టాలతో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది. నూతన చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠినమైన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు. బాధితులకు అండగా చట్టాలు నిలుస్తాయని పేర్కొన్నారు. మహిళలు, పిల్లలు ఎవరితోటైనా హింసకు ఎవరైనా హేళనంగా మాట్లాడిన మౌనం వీడి తల్లిదండ్రులకు కానీ స్నేహితులకు కానీ చెప్పుకోవాలని తెలిపారు. లేనిపక్షంలో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలన్నారు. మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. పిల్లలు మహిళలు ఏమైనా సమస్యలు ఇంట్లో కానీ బయట కానీ ఎదుర్కొంటే వెంటనే షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667343 మహిళా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712667435, సమాచారం అందించాలని, సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ భాస్కర్ రావు, అధ్యాపకులు, గజ్వేల్ షీటీమ్ ఏఎస్ఐ శ్రీరాములు, మహిళ కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ మహేష్, భరోసా సెంటర్ సిబ్బంది హరిత, సౌమ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్బన్ దొంగతనానికి పాల్పడుతున్న

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను చేదించిన జిల్లా పోలీసులు

- సదాశివపేట, సిసియస్ పోలీసుల సంయుక్త ఆపరేషన్ లో సుమారు 4.50 కోట్ల విలువ గల పల్లాడియం కార్బన్ స్వాధీనం.
- పోలీసుల అదుపులో ఆరుగురు నేరస్తులు, మారుతి సుజుకి ఫ్రాన్స్ కార్ 6-సెల్ ఫోన్లు సీజ్. : వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపి యస్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి... సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ నందు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నాడు సదాశివపేట పోలీసు స్టేషన్ పరిదిలో యావాపూర్ గ్రామంలో గల అరీన్ లైఫ్ సైన్సెస్ యూనిట్-3 కంపెనీలో జరిగిన పల్లాడియం కార్బన్ దొంగతనం గురించి అరీన్ లైఫ్ సైన్సెస్ సీనియర్ హెచ్ ఆర్ మేనేజర్ మజ్జి సూరప్పల నాయుడు ఫిర్యాదు మేరకు సదాశివపేట పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 58/2025 సెక్షన్ 331 (4), 305 బి.యన్.యస్ ప్రకారం కేసు నమోదు చేసి, ఈ కేసు ఛేదించడానికి ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్ ఆదేశానుసారం సంగారెడీ జిల్లా సిసియస్, సదాశివపేట పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, దర్యాప్తు ప్రారంభించగా నూతన సాంకేతికత/ టెక్నికల్ ఇన్ఫర్మేషన్ ఆధారంగా చేసుకొని తేదీ 19.02.2025 నాడు మద్దికుంట చౌరస్తాలో ఆరుగురు నేరస్థులను పట్టుకొని, వారి వద్ద నుండి దొంగిలించబడిన 96 కిలోలా పల్లాడియం కార్బన్ ను స్వాధీనపరుచుకోవడం జరిగింది. నిందితుల వివరాలు:ఎ-1. అల్లంసాంబశివుడు తండ్రి అల్లంరాములు, వయస్సు: 43 సంవత్సరాలు, కులం:బలిజకాపు, ప్రైవేట్ ఉద్యోగి :మసీదుపురంవిలేజ్, మహానందిమండల్, నంద్యాల(జిల్లా)ఏపీ, ప్రస్తుతం హైదరాబాద్లోని సూరారం లో నివాసం ఉంటున్నాడు.

ఎ-2. ప్రసాద్ సాహెబ్ షిటోలే తండ్రి- బాపు సాహెబ్, వయస్సు:-24 సంవత్సరాలు, కులం:-మరాటా, జెసిబి డ్రైవర్, నివాసం-దేవల్గవ్గడ(వి), దౌండ(టెక్), పూణే, మహారాష్ట్ర.ఎ-3. ఆదిత్య అంకుష్ మన్నె తండ్రి అంకుష్, వయస్సు: 23 సంవత్సరాలు, కులం: మహర్, లేబర్, నివాసం: అవన్ నగర్, పటాస్ గ్రామం, దౌండ్క్, పూణే జిల్లా మహా రాష్ట్రం. ఎ-9. తమ్మ ముక్కంటి రెడ్డి తండ్రి నారాయణరెడ్డి, వయస్సు: 47 సంవత్సరాలు, కులం: రెడ్డి, : అరేన్ లైఫ్ సైన్సెస్ (యూనిట్-3) ప్రైవేట్ లిమిటెడ్లో సీనియర్ మేనేజర్ స్టోర్లో ఉ న్నారు. లిమిటెడ్, యావపూర్ గ్రామం సదాశివపేట, నివాసం: ప్లాట్ నెం. 65, శ్రీ సాయి కుటీర్, లక్ష్మారెడ్డిపాలెం, హయత్ నగర్, హైదరాబాద్.ఎ-10. మట్టా కుటుంబ రావు తండ్రి నాగయ్య, వయస్సు: 46 సంవత్సరాలు, కులం: ఎస్సీ (మాల), వ్యాపారం, నివాసం తాండవపల్లి గ్రామం, అమలాపురం మండలం, అంబేద్కర్ కోన సీమ జిల్లా ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు వాణి నగర్, చింతల్, హైదరాబాద్.

ఎ-11. గుమ్మడి శ్రీనివాస్ రావు తండ్రి శివయ్య, వయస్సు: 47 సంవత్సరాలు, కులం: కాపు, : కెమికల్ వ్యాపార వ్యాపారం, నివాసం కొల్కలూరు గ్రామం, తెనాలి మండలం, ఆంధ్ర ప్రదేశ్ గుంటూరు జిల్లా, ఇప్పుడు ప్లాట్ నెం. 302, దీపికా రెసిడెన్సీ, గాజులరామారం, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా.వివరాలలోకి వెళ్లితే: నేరస్థుడు సాంబశివుడు వివిధ ఫార్మా కంపెనీలో పని చేయడం వలన అతనికి పల్లాడియం కార్బన్ యొక్క విలువ గురించి పూర్తి అవగాహన కలదు. నేరస్థుడు దానిని ఆధారంగా చేసుకుని తప్పుడు మార్గంలో అక్రమంగా డబ్బులు సంపాదించాలనే దురుద్దేశ్యంతో గతంలో అతను పూణేలో ఫార్మా కంపెనీలో పనిచేసేటప్పుడు అక్కడ అతనితో పని చేస్తున్నా ప్రసాద్ మరియు అన్మోల్ జగ్గే రాజుతో పరిచయం చేసుకొని, ఫార్మా కంపెనీలో పల్లాడియం కార్బన్ ను దొంగతనం చేసి తీసుకురావలసిందిగా, దానిని అమ్మగా వచ్చిన డబ్బులను సమానంగా పంచుకుందాం అని చెప్పి, నేరస్తుడు సాంబశివుడు పూణేలో లో పని మానేసి తిరిగి హైదరాబాద్ వచ్చి పల్లాడియం కార్బన్ లభించే ఫార్మా కంపెనీల గురించి తెలుసుకుంటూ అక్కడ పనిచేస్తున్న స్టోర్ సిబ్బందికి డబ్బులు ఆశ చూపెట్టి అట్టి కంపెనీ యొక్క మెటీరియల్ గురించి పూర్తి సమాచారం తీసుకొని ప్రసాద్ టీం లేదా అమోల్ జాగడే టీంకు తెలియజేస్తుండేవాడు.2023లో నేరస్తుడు సాంబశివుడు అమోల్ జాగడే ఏ రాజు మరియు అతని గ్యాంగ్ సభ్యులు గుమ్మడిదల పోలీసు స్టేషన్, బొంతపల్లిలో గల న్యూల్యాండ్ కంపెనీలో సుమారు 35 కేజీల పల్లాడియం కార్బన్ దొంగతనం చేశారని, 2024 నవంబర్ లో అమోల్ జాగడే రాజు గ్యాంగ్ బొల్లారంలో గల రాంప్యాక్స్ కంపెనీలో సుమారు 8 కిలోల పల్లాడియం కార్బన్ దొంగతనం చేశారని, 2024 డిసెంబర్ లో ప్రసాద్ మరియు అతని గ్యాంగ్ సభ్యులు ఎ-2 మరియు ఎ-8 బీదర్ లోని సాయి లైఫ్ సైన్సెస్ లో సుమారు 15 నుండి 17 కిలోల కెమికల్ పౌడర్ దొంగతనం చేశారని, ఆదేవిధంగా 20 రోజుల క్రితం సాంబశివుడు సదాశివపేట పోలీసు స్టేషన్ పరిదిలో యావాపూర్ గ్రామంలో గల అరీన్ లైఫ్ సైన్సెస్ యూనిట్-3 గురించి తెలుసుకొని అతని ప్రణాళిక ప్రకారం ఇట్టి కంపెనీకి వచ్చి స్టోర్ మేనేజర్ అయిన ముక్కంటి రెడ్డి ని కలిసి అతనికి డబ్బుల ఆశ చూపి మెటీరియల్ యొక్క పూర్తి వివరాలు తెలుసుకొని ప్రసాద్ కు చెప్పగా తేదీ 08.02.2025 నాడు రాత్రి ప్రసాద్ మరియు అతని గ్యాంగ్ సభ్యులు ఎ-2 - ఎ-8 కంపెనీ నుండి సుమారు 120 కిలోలు పల్లాడియం కార్బన్ దొంగలించినట్లు విచారణలో తేలింది. దీని విలువ మొత్తం సుమరు 4.5 కోట్లు ఉంటుంది.

**మొత్తం చేదించిన కేసుల వివరాలు :** సంగారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి వివిధ రకాల పరిశ్రమలకు తెలియజేయునది ఏమనగా పరిశ్రమల, ఉద్యోగుల భద్రత దృష్ట్యా సెక్యూరిటీని పెంచాలని, సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగుల పూర్తి వివరాలను కలిగి ఉండాలని, గుర్తింపులేని, నేరాలకు పాల్పడిన వారిని వారిని ఉద్యోగులుగా తీసుకోరాదని అన్నారు. తమ కంపెనీలలో నిలువ ఉన్న సరుకును తరుచూ ఆడిట్ చేస్తూ అప్డేట్ గా ఉండాలని సూచించారు. కంపెనీ, ఉద్యోగుల భద్రతకు కట్టుబడి ఉండాలని సూచిస్తూ ఎలాంటి నేరాలు జరిగిన వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కేసు చేదనలో కృషి చేసిన సదాశివపేట ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, సిసియస్, ఇన్స్పెక్టర్ శివ కుమార్, కొండాపూర్ ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్, పి.రాము నాయుడు ఇన్స్పెక్టర్, ఎస్ఐ శ్రీకాంత్, కొండాపూర్ ఎస్ఐ హరి శంకర్ గౌడ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి, రివార్డులు ప్రకటించడం జరిగింది. ఈ ప్రెస్ మీట్ నందు జిల్లా జిల్లా అదనపు ఎస్పీ సంజీవరావు, సత్తయ్య గౌడ్ డి.ఎస్.పి సంగారెడ్డి, మహేష్ గౌడ్ ఇన్స్పెక్టర్ సదాశివపేట పిఎస్ వి.శివకుమార్ ఇన్స్పెక్టర్ సిసిఎస్ సంగారెడ్డి, పి రాము నాయుడు ఇన్స్పెక్టర్ సిసిఎస్ సంగారెడ్డి, కె.శ్రీకాంత్ ఎస్ఐ, సిసిఎస్ సంగారెడ్డి మరియు సదాశివపేట సిబ్బంది, శ్రీ రామకృష్ణ, , కానిస్టేబుల్ గణపతి రావు, వెంకటేశం, అమానుల్లా, వీరేశం మరియు సిసిఎస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రెక్య, కానిస్టేబుళ్లు మతిన్, శశి, అన్వర్, సలీం, ప్రశాంత్, ఉదయ్ కిరణ్, మోహన్, సతీష్, ఆసిఫ్ పాల్గొన్నారు జిల్లా ఎస్పీ సిహెచ్ రూపేష్ సిబ్బందిని అభినందించినారు.

## మానవత దృక్పథంతో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన డాక్టర్ సీలావుద్దీన్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని మాదాపూర్ గ్రామంలో గత పది రోజుల క్రితం మంగలి విట్టల్ అనే వ్యక్తి ఇల్లు అగ్నికి ఆహుతి అయి ఇల్లు మొత్తం దగ్ధం కావడం జరిగింది. విషయం తెలుసుకున్న అదే గ్రామానికి దగ్గర సమీపంలో సిరూర్ గ్రామంలో 30 ఏళ్లుగా క్లినిక్ నడిపిస్తూ ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్న డాక్టర్ సల్లావుద్దీన్, బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి 5 వేల రూ. రెండు నెలలకు సరిపడే నిత్యవసర సరుకులు బట్టలు రైస్ ఆయిల్ మధు ఇతర సామాగ్రిని కుటుంబానికి గురువారం నాడు అందించడం జరిగింది ప్రతి ఒక్కరికి రెండు జతల బట్టలను పంపిణీ చేయడం జరిగింది. అంతేకాకుండా ఆ కుటుంబంలో ఎవరికి ఏ అనారోగ్యం సమస్య వచ్చిన ఉచితంగా వైద్యాన్ని అందిస్తానన్నారు. మానవత దృక్పథంతో సహాయాన్ని అందజేసిన డాక్టర్ సల్లావుద్దీన్ కు బాధిత కుటుంబీకులు ధన్యవాదాలు తెలియజేస్తూ కుటుంబమంతా ఎల్లప్పుడు రుణపడి ఉంటామని అన్నారు. సేవా కార్యక్రమంలో శివకుమార్, ప్రవీణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పరామర్శ



మునిపల్లి మేజర్ న్యూస్: మండలంలోని అంతారం గ్రామానికి చెందిన మహమ్మద్ ఇస్మాయిల్ కూతురు ఆలియా బేగం ఇటీవల మృతి చెందిన విషయం అందరికి తెలిసిందే. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, సుప్రీంకోర్టు ముఖిమ్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శశి కుమార్ తదితరులు బాధ్యత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, సుప్రీంకోర్టు న్యాయవాది మ-ఖిమ్ లు మాట్లాడుతూ బాలిక ఆదుకునేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు, కుటుంబంలో ఒకరి ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతకుముందు ఆలియా బేగం మృతి పట్ల వాళ్లు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వారి వెంట మాజీ సర్పంచ్ శంకర్, బిఆర్ఎస్ నాయకులు కుదుబోద్దీన్, మౌలానా, ఆనంద్, విటల్, అప్సర్, సుల్తాన్, ఇంతియాజ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ జిల్లా కలెక్టర్ .ఏం.మను చౌదరి





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : బాలికల వసతి గృహాలలో భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామంలోని షెడ్యూల్ కులాల బాలికల సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లో బాలికల డార్మెటరీ, వంటగది స్టోర్ రూమ్ లను పరిశీలించారు. వంట సరుకుల సరఫరా ఎలా ఉందని ఏదైనా ఇబ్బంది ఉంటే తెలియజేయాలని అన్నారు. మెనూ ప్రకారం అల్పాహారం వండేందుకు అవసరమైన వంట పాత్రల కొరత ఉంటే జిల్లా వ్యాప్తంగా అన్ని ఎస్సీ హాస్టల్లలో పరిశీలించి వాటి కొనుగోలు కోసం ప్రతిపాదనలు పంపాలని జిల్లా ఇంచార్జి ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి హామీద్ ను ఆదేశించారు. మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం తో పాటు స్నాక్స్ కచ్చితంగా అందించాలని అన్నారు. బాత్రూంలకు సరిగా డోర్స్ లేకపోవడంతో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మాధవి పై ఆగ్రహం వ్యక్తం చేసి బాలికల హాస్టల్లలో భద్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే కొత్త డోర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ సరిత, ఎంపీడీవో లక్ష్మప్ప ఉన్నారు.

## ఆయిల్ ఫాం ఫ్యాక్టరీనీ సందర్శించిన జిల్లా కలెక్టర్.ఏం.మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: నంగునూరు మండలంలోని నర్మెట్ట గ్రామంలో నిర్మాణంలో గల ఆయిల్ ఫెడ్ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నీ జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి గురువారం రోజున సందర్శించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీలో జరుగుతున్న నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత పని జరిగింది ఎప్పటి లోగా ఫ్యాక్టరీ పనులు కంప్లీట్ అవుతాయి అని అరతీయడం జరిగింది, ఫ్రెష్ ఫ్రూట్ బంచెస్ ప్రాసెసింగ్ షేడ్స్ మరియు బాయిలర్ లు మే నెల లోపల కంప్లీట్ అవ్వాలని ఆదేశించారు , పవర్ ప్లాంట్ జూన్ మొదటి వారం వరకు పని పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని సివిల్ల్, మెకానికల్ పనులు త్వరగా కంప్లీట్ చేసి ఫ్యాక్టరీ ను జూన్ మొదటి వారం లోగా రైతు లకు అందుబాటులో తేవాలని ఆయిల్ఫేడ్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, నిర్మాణ సంస్థ సైట్ మేనేజర్లను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా హార్టికల్చర్ మరియు సెరికల్చర్ అధికారి సువర్ణ, ఉద్యాన శాఖ అధికారులు, నంగునూరు తహసిల్దార్ సరిత, ఎంపిడిఓ లక్ష్మప్ప తదితరులు ఉన్నారు.

# బొర్ర సురేష్ కు ఆర్ఎస్ ప్రవీన్ కుమార్ పరామర్శ



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామానికి చెందిన బొర్ర బుచ్చవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.సమాచారం తెలుసుకున్న స్వేరోస్ నెట్ వర్క్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీన్ కుమార్ గురువారం బాధిత కుటుంబ సభ్యుడు స్వేరోస్ నెట్ వర్క్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొర్ర సురేశ్ కుమారును పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలతో ఆర్ఎస్ ప్రవీన్ కుమార్ నివాలర్పించారు.స్వేరోస్ నెట్ వర్క్ జిల్లా కార్యవర్గ సభ్యులు,అయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఎల్లాలింగేశ్వర మహారాజ్ జాతర మహొత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి







నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నాగల్ గిద్ద మండల పరిధిలోని ఔదత్ పూర్ గ్రామంలో గురువారం ప్రతి సంవత్సరం ఎంతో అంగారంగా వైభవంగా నిర్వహించే ఏళ్లలింగేశ్వర మహారాజ్ జాతర మహొత్సవం శ్రీ మచ్చేందర్ నాథ్ మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతరలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట తాజా మాజీ సర్పంచులు గుండె రావు పాటిల్, అనిల్ పాటిల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వినోద్ పాటిల్ నాగలిగిద్ద యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సచిన్ పాటిల్ సంతోష్ అంబాజీ, నర్సింగ్ రావు పాటిల్, హనుమంతు, అంబదాస్, మల్లికార్జున్, మంజునాథ్,గ్రామ పెద్దలు భక్తులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకోసం ఇంటింటిప్రచారం





కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండలంలోని భుజారంపేట, వెంకటాపూర్ గ్రామాల్లో కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ భారతీయ జనతాపార్టీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి మరియు టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని మండల బిజెపి కార్యకర్తలు గురువారం నాడు పట్టభద్రుల ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం జరిగింది. మరియు టీచర్ల సమస్యలను పై పోరాడానికే భారతీయ జనతా పార్టీ మాత్రమే శక్తి ఉందని వాళ్లకు సంబంధించిన సమస్యలపై భారతీయ జనతా పార్టీ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని అందుకే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మండలంలో పెద్ద ఎత్తున మెజార్టీ తీసుకొస్తారని నమ్మకం ఉందని తెలియడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మధు, వెంకటాపూర్ బూత్ అధ్యక్షులు బాలశెట్టి, విద్యాసాగర్ రెడ్డి, కుమార్, రాజు,కృష్ణ, రమేష్, శివ, నరేందర్, మాలేషం, ఎం మల్లేశం, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# మరాఠా యోధుడు చత్రపతి శివాజీ జన్మదిన వేడుకలు

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని పొతంశెట్టిపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు శివాజీ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 19న ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని జరుపుకుంటారు. మరాఠా రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ ఒక సహజ నాయకుడు మరియు గొప్ప యోధుడు. ఈ సంవత్సరం మరాఠా రాజు 395వ జయంతిని జరుపుకుంటారు. శివాజీ జయంతి అని కూడా పిలువబడే ఈ రోజును మహారాష్ట్రలో మరియు భారతదేశంలోని వివిధ మరాఠా మాట్లాడే సమాజాలలో ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. పుత్తంశెట్టిపల్లి లోని చత్రపతి శివాజీయువసేన ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో సాయిని యాదగిరి ధర్మాగౌడ్ సంధీప్ రంజిత్ మహిపాల్ మహేశ్ ప్రవీన్ ,నాని ,వడ్ల బాను అంజనేయులు సిద్ధి రాములు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండల గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తంతిరి పోచయ్య కుమార్తె యొక్క వివాహ వేడుకకు గురువారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట తాజా మాజీ ఎంపిటిసి లింగా రెడ్డి సీనియర్ నాయకులు రాధకిషన్ సెట్,వినోద్ పాటిల్ రఘుపతి రెడ్డి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను

## ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే





నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండల గ్రామనికి చెందిన తంతిరి పోచయ్య కుమార్తె యొక్క వివాహ వేడుకకు గురువారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి యువ నాయకురాలు శ్రేయ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీపీ సాయి రెడ్డి ప్రశాంత్ సాగర్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంతారం గ్రామాన్ని సందర్శించిన ఎస్పీ



మునిపల్లి మేజర్ న్యూస్ : ఈనెల 16వ తేదీన మండలంలోని అంతారం గ్రామానికి చెందిన వీరారెడ్డి, విజయ్ రెడ్డిలు చేసిన దాడిలో అదే గ్రామానికి చెందిన మహమ్మద్ ఇస్మాయిల్ కూతురు ఆలియా బేగంకు మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ ప్రజలను రెచ్చగొడుతున్న నేపథ్యంలో గురువారం నాడు అంతారం గ్రామాన్ని సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్, సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య గౌడ్ లు సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం జరిగిన సంఘటనకు సంబంధించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను ఎవరు నమ్మవద్దని సూచించారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎస్పి వెంట సిఐ వెంకటేశ్, ఎస్ఐ రాజేష్ నాయక్ తదితరులు ఉన్నారు.